GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 257 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 08-05-2024 | పేజీలు : 3

ఎన్నికలకు మద్యం, డబ్బులు

ఓటర్లను ప్రలోభావాలు గురిచేస్తున్న ప్రధాన పార్టీలు

టి మీడియా, మే 7,పెద్దకొడప్ గల్ (నిజామబాద్) :

మండలంలోని ప్రధాన పార్టీ నాయకులు ఓటర్ మహాశయులను ఆకర్షించుకునేందుకు మద్యం డబ్బులతో ఓటర్లను అరేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు చివరి అంకానికి చేరుకుంటున్న నేపథ్యంలో ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి ఆయా పార్టీ అభ్యర్థులు ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్య పార్టీల అభ్యర్థులు పంపకాల పర్వానికి తెరతీశారు. ప్రలోభాలే ఓటు బలంగా భావిస్తూ.. ఓటుకు నోటు సూత్రాన్ని అమలు చేస్తున్నారు. ఓటు బలాన్ని.. నోటు బలహీనతతో సొమ్ము చేసుకునేందుకు సిద్ధమయ్యారు.ఈ నెల 13న ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కంటే ముందే అభ్యర్థుల దృష్టి అంతా ఓటర్ల చెంతకు నోట్లను చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ముందస్తుగానే నగదును ఆయా గ్రామాలు, వార్డులకు తరలిస్తున్నారు. ఇప్పటికే కొందరు నాయకులు కొన్ని ప్రాంతాల్లో సాఫీగా ఈ ప్రక్రియ సాగించారు. కొన్నిచోట్ల పార్టీల పంపకాలు పేచీలకు ఆజ్యం పోస్తున్నాయి. నువ్వా.. నేనా అంటూ సాగే ఎన్నికల పోరులో దండిగా డబ్బులు వస్తాయని ఆశించామని, పరిస్థితి వేరేలా ఉందని ఆరోపణలు గుప్పిస్తున్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటుకు ఎంత ఇస్తారంటూ బహిరంగంగా ప్రశ్నిస్తున్నారు. కనీసం ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు ఇవ్వాలనే చర్చ జోరుగా సాగుతుంది. ఇంకొన్ని చోట్ల పక్కా హామీలతో డబ్బు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఓటు నజరానాలు అందజేశారు. అయితే ఈ పంపకాలను కొందరు ఓటర్లు సహించడం లేదు. మేమేంటో చూపిస్తామంటూ కొన్ని ప్రాంతాల్లో బహిరంగ శపథాలు చేస్తున్నారు.

పైకి ధీమా..లోలోపల దిగులు

మండలంలోని కొందరు నాయకులు ఓటర్ల నాడిని పట్టుకోవడంలోవిఫలమవుతున్నారు.పోలింగ్ బూత్లపై ఆధారపడి ఓటర్లకు డబ్బుపంపిణీ చేసేందుకు సిద్ధమైన నాయక గణంలో ఇప్పుడు

కలవరపాటుమొదలైంది. ఓటు బాసలు చేయించుకుంటూ.. నోటు ఊసులు చెప్పుకొంటున్నారు. కానీ, ఓటరు నాడి పట్టుకోవడంలో ఊగిసలాటకొనసాగుతోంది.పంపకాల పేచీలు ఏమైనా కలవరపాటు గురిచేస్తాయా అంటూ ఆందోళనలో ఉన్నారు.ఒక్క ఓటుకు రూ.వెయ్యి, రూ.2 వేలు ఇచ్చినా.. చివరికి మాకేవేస్తారా? అనే సంశయం వ్యక్తమవుతోంది. పైకి గెలుపుపై ధీమానువ్యక్తం చేస్తున్నా లోలోపల దిగులు గుబులు పుట్టిస్తోంది. ఇదిలా ఉంటేద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం ఇది ఒక దఫా మాత్రమే.. ఇంకా6రోజుల సమయం ఉంది కదా.కంగారు పడకండి అంటూఓటర్లనుసముదాయించే పనిలో నిమగ్నమవుతున్నారు.కేంద్రాలకువెళ్లేలోపు మీకు నజరానాలు అందుతాయంటూ ఆశ పెడుతున్నారు.

భారీగా మద్యం నిల్వలు

ఈ ఎన్నికల్లో ఓటర్లను వశం చేసుకోవడానికి రాజకీయ నేతలు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఒక్కో మద్యం దుకాణంలో రూ.10 లక్షల వరకు స్టాక్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవైపు మద్యం అమ్మకాలు, తరలింపుపై భారీస్థాయిలో నిఘా కొనసాగుతున్నా ఓటర్లకు మాత్రం మద్యం చేర్చుతున్నారు. కొందరు నాయకులు కార్యకర్తలకు చీటీలు ఇస్తే.. మరికొందరు టోకెన్లు, మరి కొందరు నేరుగా ఇంటింటికి తిరిగి మద్యం బాటిళ్లు అందిస్తున్నారు.దీంట్లో యువత కీలకపాత్ర పోషిస్తున్నారు. బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాలకు ద్విచక్రవాహనాల సహాయంతో మద్యం తరలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చీప్ లిక్కర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. కేవలం కూలీలు, రైతులు, మధ్యతరగతి వారికి చీప్ లిక్కర్, క్వాటర్స్, కొంత రిచ్నెస్ ఉన్న వ్యక్తులకు బ్రాండెడ్ బాటిళ్లు ముట్టజెప్పుతున్నారు. ఇక పల్లెల్లో ఓటర్లకు ఇవ్వడానికి రూ.500, 200 నోట్లు భారీస్థాయిలో సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

పార్టీల వారీగా...

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రత్యక్ష దైవంగా భావించడం పరిపాటి. ఏ పుట్టలో ఏ పాముందో అదే మనకు బలంగా మారుతుందో అంటూ అందరినీ ప్రసన్నం చేసుకోవడం సహజం. కానీ, ఈ ఎన్నికల్లో మాత్రం అభ్యర్థులు బలంగా పడే ఓట్లను మాత్రమే కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.అందులో భాగంగానే తమ ఓటు వీళ్లని నమ్మిన వాళ్లకే డబ్బు చెల్లిస్తున్నారు. సర్వేలతో మూడు పార్టీల నాయకుల ఆయా బూత్ల వారీగా నిర్ధారించుకున్నారు. ఆ మేరకు మాత్రమే డబ్బు అందజేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

మే13న, జూన్ 4న ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

టీ మీడియా, మే 7, హైదరాబాద్ :

మే13న , జూన్ 4న ప్రభుత్వ ఉద్యోగులకు వేతనంతో కూడిన సెలవును ప్రకటించింది. ఎన్నికల ఫలితాల తేదీ అయిన వేతనంతో కూడిన సెలవును కూడా మంజూరు చేసింది.లికాగా.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేతనంతో కూడిన సెలవులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు ఎన్నికల అధికారులు సెలవులు ఇచ్చారు. తెలంగాణలో లోక్సభ ఎన్నికలు మే 13, 2024న ఒకే దశలో జరుగుతాయి. మొత్తం ఏడు దశల్లోని ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది. రాష్ట్రంలో వేడిగాలుల కారణంగా 12 లోక్సభ నియోజకవర్గాల్లో పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గంట వరకు పొడిగించబడింది. మల్కాజిగిరి లోక్సభ స్థానంలో భాగమైన కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఓటర్లకు మే 13న రెండుసార్లు పోలింగ్ జరగనుంది. ఇందులో ఒకటి ఎంపీ, రెండోది ఎమ్మెల్యే ఓటు వేయాల్సి ఉంటుంది.. కాగా.. ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతోంది. ఎన్నికల కోసం 3,986 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 23,500 మంది ఉద్యోగులు ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోంది. ఓటు ఉన్న వారు వచ్చి ఓటు వేయాలన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం హెచ్చరించింది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని సూచించారు. ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తూ ప్రకటన విడుదల చేశారు.

రైతు బంధు నిధుల విడుదలకు ఎన్నికల సంఘం బ్రేక్

టీ మీడియా, మే 7, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు బందు నిధుల విడుదలపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు బంధు విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ ఫిర్యాదు చేశారు. రైతు బంధు చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది. ఎన్నికలు జరుగుతున్న వేళ బహిరంగంగా ఈ నెల తొమ్మిదిలోగా అయిదు ఎకరాల రైతులకు రైతు బంధు నిధులు వారి ఖాతాలలో జమ చేస్తామని ప్రకటించడం కోడ్ ఉల్లంఘనేనంటూ నిధులు విడుదలను ఆపాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించింది ఎన్నికల కమిషన్.హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారుకు ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. రైతు బందు నిధుల విడుదలపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించింది. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత నిధులు విడుదల చేయాలని స్పష్టం చేసింది. రైతు బంధు విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఎన్ వేణుకుమార్ ఫిర్యాదు చేశారు. రైతు బంధు చెల్లింపులపై రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఫిర్యాదును పరిశీలించిన ఎన్నికల కమిషన్ సీఎం రేవంత్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంది. ఎన్నికలు జరుగుతున్న వేళ బహిరంగంగా ఈ నెల తొమ్మిదిలోగా అయిదు ఎకరాల రైతులకు రైతు బంధు నిధులు వారి ఖాతాలలో జమ చేస్తామని ప్రకటించడం కోడ్ ఉల్లంఘనేనంటూ నిధులు విడుదలను ఆపాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ఆదేశించింది ఎన్నికల కమిషన్.

ప్రధానమంత్రి పర్యటన పటిష్ట బందోబస్తు

1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

టి మీడియా, మే 7, వేములవాడ:

దేశ ప్రధాని మే 8 పర్యటనలో భాగంగా వేములవాడ పట్టణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం వేములవాడ పట్టణంలోని మహారాజా గార్డెన్ లో ఏర్పాటు చేసిన బందోబస్తు బ్రీఫింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని అధికారులకు, సిబ్బందికి పూర్తి వివరాలతో బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఈ యొక్క పర్యటనలో భాగంగా దాదాపు 1200 మంది అధికారులు సిబ్బంది పాల్గొననున్నారు. బందోబస్తును 10 సెక్టార్ల గా విభజించి ఎస్పి అదనపు ఎస్పి స్తాయి అధికారులను బాధ్యులుగా నియమించడం జరిగింది అని తెలిపారు. బందోబస్త్ కి వచ్చిన పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లనే పూర్తి చేసినట్లు తెలిపారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను పూర్తి అప్రమత్తతో ఐడి కార్డులను తప్పనిసరిగా ధరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. హెలికాప్టర్ వద్ద విధులు నిర్వహించేవారు అలర్ట్ గా ఉండాలని హెలికాప్టర్ వద్దకు ఎవరిని రానివ్వకూడదని సూచించారు. ప్రతి అధికారి బందోబస్తు కేటాయించిన ప్రాంతం పై పూర్తి అవగాహన, చేయవలసినటువంటి డ్యూటీ గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. డ్యూటీ ప్రదేశం నుంచి ఎవరు ఎట్టి పరిస్థితుల్లో వదిలి వెళ్ళకూడదు అని డ్యూటీ పరంగా లేదా ఏదైనా సందేహం ఉంటే సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ లు ఎస్.ఐ లు, ఇతర జిల్లా నుంచి వచ్చిన డిఎస్పీలు సి.ఐలు, ఎస్సైలు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలో మోదీ! మరో విడత ప్రచారం..

వేములవాడకు ప్రధాని

టి మీడియా, మే 7,వేములవాడ :

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్నికల సమరం పీక్ స్టేజ్‌కు చేరుకుంటోంది. ఎన్నికల ప్రచారానికి మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రధాన పార్టీల నేతలంతా సుడిగాలి పర్యటనలకు శ్రీకారం చుట్టారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం తెలంగాణ, ఏపీలో ప్రచార హోరెత్తించబోతున్నారు. దానిలో భాగంగా.. ఇవాళ రాత్రికి హైదరాబాద్‌కు రానున్నారు ప్రధాని మోదీ. రాత్రి 8 గంటల 10నిమిషాలకు హైదరాబాద్ చేరుకోనున్న మోదీ.. రాజ్‌భవన్ బస చేస్తారు.తెలంగాణ, ఏపీలోని పలు ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఉదయం తొమ్మిదన్నర గంటలకు వేములవాడ చేరుకుని రాజరాజేశ్వరస్వామిని దర్శించుకుంటారు. వేములవాడ బీజేపీ బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత.. వరంగల్ సభకు హాజరవుతారు. మే 8 నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలోని వేమువాడకు వస్తున్నారు. దీంతో.. అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే భారత ప్రధానమంత్రి ఎప్పుడు వచ్చినా హైదరాబాద్ లేదా టూటైర్ నగరాల్లో పర్యటించి వెళ్లిపోతుంటారు. అలాంటిది చరిత్రలో మొదటిసారి తెలంగాణలోని ఓ ప్రముఖ శైవక్షేత్రానికి వస్తుండటం విశేషంగా చెప్పుకుంటున్నారు.ప్రధాని మోదీ ఉదయం ప్రత్యేక హెలికాప్టర్‌లో వేములవాడకు చేరుకుంటారు. ఉదయం 8 గంటలకు రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పర్యటనలో ఉదయం 8:30 గంటలకు మోదీ వేములవాడ శివారులోని బాలానగర్ దగ్గర ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. ప్రధాని మోదీ రాక సందర్భంగా గుడి చెరువు ప్రాంగణంలోనే హెలిప్యాడ్ సిద్ధం చేశారు. వేములవాడ రాజన్నను దర్శించుకున్న తొలి ప్రధానిగా మోడీ రికార్డులకు ఎక్కనున్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు వరంగల్ ప్రచార సభకు హాజరవుతారు. వరంగల్ సభ నుంచి హైదరాబాద్ కు చేరుకుని ఢిల్లీకి పయనమవుతారు. ఇక ఈ నెల 10వ తేదీన మళ్లీ తెలంగాణలో ప్రధాని మోడీ పర్యటించనున్నారు. మహబూబ్ నగర్ లోని నారాయణ పేట్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మోదీ పాల్గొంటారు. మే 10వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు.

ఆంధ్రప్రదేశ్ పర్యటనకు ప్రధాని మోదీ

అటు.. ఏపీలోనూ రెండు ప్రాంతాల్లో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. వరంగల్ సభ తర్వాత.. ప్రధాని మోదీ బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని, అక్కడి నుంచి ఏపీకి వెళ్తారు. మధ్యాహ్నం 3గంటల 45నిమిషాలకు రాజంపేట బీజేపీ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత.. రాత్రి 7 నుంచి 8 గంటలకు విజయవాడలో రోడ్ షో నిర్వహిస్తారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి.. బెంజి సర్కిల్ వరకు ప్రధాని **మోదీ రోడ్ షోలో పాల్గొంటారు.**

తెలంగాణకు అమిత్ షా, రాజ్‌నాథ్

మే 8వ తేదీ రాత్రి కేంద్ర హోం మంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు రానున్నారు. మే 9న ఉదయం 9 గంటలకు భువనగిరి నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొంటారు. ఇక కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సైతం తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన హైదరాబాద్‌కు చేరకుని, ఉదయం 9 గంటలకు వరంగల్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు రాజ్ నాథ్ సింగ్. అనంతరం ఉదయం 11 గంటలకు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలోని బాన్సువాడలో జరిగే బహిరంగ సభలోనూ రాజ్ నాథ్ సింగ్ పాల్గొంటారు.

ప్రశాంతంగా ముగిసిన మూడో దశ ఎన్నికల పోలింగ్

టి మీడియా, మే 7, ఢిల్లీ :

దేశంలో ఈసారి సార్వత్రిక ఎన్నికలు మొత్తం 7 దశల్లో జరగనుండగా, నేడు మూడో దశ పోలింగ్ చేపట్టారు. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. అప్పటికే క్యూ లైన్లలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. మూడో దశలో 11 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 లోక్ సభ నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరిగింది. ఈ దశలో గుజరాత్ లోనూ పోలింగ్ జరగ్గా, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా, నేటి పోలింగ్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 60 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాష్ట్రాల వారీగా చూస్తే%% బీజేపీ పాలిత అసోంలో అత్యధికంగా 74.86 శాతం పోలింగ్ నమోదైంది. అసోంలో వర్షం కురుస్తు న్నప్పటికీ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా తరలి వచ్చారు. పశ్చిమ బెంగాల్ లో సాయంత్రం 5 గంటల సమయానికి 73.9 శాతం పోలింగ్ జరిగింది. ఛత్తీస్ గఢ్ లో 66.87 శాతం, మధ్యప్రదేశ్ లో 62.28 శాతం, మహారాష్ట్ర లో 53.40 శాతం, గుజరాత్ లో 55.22 శాతం, బీహార్ లో 56 శాతం, ఉత్తరప్రదేశ్ లో 51.53 శాతం ఓటింగ్ నమోదైనట్టు కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది...

ఓటు వేసిన ప్రధాని మోడీ..

రాఖీ కట్టిన వృద్ధురాలు

టి మీడియా, మే 7,అహ్మదాబాద్: దేశంలో మూడో విడత సార్వత్రిక ఎన్నికలు కొనసాగుతున్నాయి. గుజరాత్, కర్నాటకలో 14, మహారాష్ట్రలో 11, ఉత్తర ప్రదేశ్‌లో 10, మధ్యప్రదేశ్ 9, ఛత్తీస్‌గఢ్‌లో 7 ఏడు స్థానాలు సహా పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, గోవాలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేసింది ఎన్నికల సంఘం. మొత్తం 11 రాష్ట్రాలు.. 93 సీట్లకు పోలింగ్ కొనసాగుతోంది. ఈ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా అహ్మదాబాద్‌లోని పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్ర మోడీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజలకు అభివాదం చేసిన తర్వాత ఒక వృద్ధ మహిళ ప్రధానమంత్రి నరేంద్ర దీకి రాఖీ కట్టింది. ప్రధాని చేతులు జోడించి ఆమె ఆశీస్సులు కోరారు. ప్రధాని మోదీ ఓటు వేసిన తర్వాత రోడ్డుకు ఇరువైపులా ఉన్న జనాల వైపు చూస్తూ అభివాదం చేశారు. ఈ ఉదయం ఓటు వేయడానికి ప్రధాని మోదీ సోమవారం అర్ధరాత్రి గుజరాత్ చేరుకున్నారు. ఆయనతో పాటు అమిత్ షా కూడా పోలింగ్ బూత్ వద్ద ఉన్నాఅతను తన సంప్రదాయ కుర్తా పైజామా, కుంకుమపువ్వు రంగు హాఫ్ జాకెట్ ధరించారు. పోలింగ్ బూత్ నుంచి బయటకు వెళ్లిన ఆయన తన వేలిపై చెరగని సిరా గుర్తును చూపించి మీడియాతో మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు వేయాలని కోరారు

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు కావలెను.
Regd. No. 100/20
MEDIA
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

దంచికొట్టిన వాన..రాహుల్ గాంధీ సభ రద్దు

- మరో 5 రోజులు వానలే వానలు

టి మీడియా, మే 7,కరీంనగర్:

కరీంనగర్ జిల్లాలో మంగళవారం (మే 7) మధ్యాహ్నం వర్షం దంచికొట్టింది. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. రోజంతా భానుడి భగభగలతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అయితే మధ్యాహ్నం 3.30 గంటల నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో జనాలు సేద తీరారు. ఈదురు గాలులకు పలు చోట్ల టెంట్లు కుప్పకూలాయి. అయితే ఆ టైంలో టెంట్ల కింద ఎవరు లేక పోవడంతో ప్రాణాపాయం తప్పింది. పలుచోట్ల చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు మంగళవారం కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాలలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సభ జరగవల్సి ఉంది. మధ్యాహ్నం కురిసిన ఆకస్మిక వర్షానికి సభ రద్దైంది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలకు పలు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. చేతిలో కాసులు పడక ముందే ధ్యాన్యం తడిసి పోవడంతో రైతులు కన్నీరు పెట్టుకున్నారు. తడిసిన ధాన్యం కొనే

నాథుడెవరంటూ కన్నీరు పెట్టుకుంటున్నారు.

రానున్న ఐదు రోజులు వానలే.. వానలు

తెలంగాణలో రాగల ఐదు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మంగళవారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నట్లు తెలిపింది. గంటలకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావారణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మరో ఐదు రోజులపాటు రాష్ట్రంలో పలు జిల్లాల్లో వానలు కురవనున్నాయిఆదిలాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ అయ్యింది. బుధవారం పలుచోట్ల తేలికపాటి చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. గురు, శుక్రవారాల్లో పలు చోట్ల ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ సూచించింది.

9 వరకు అవకాశం

- సీఈవో ముకేశ్‌కుమార్ మీనా

టి మీడియా, మే 7,విజయవాడ:

ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా స్పష్టం చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సుమారు 70 శాతం పూర్తయిందన్నారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి మరో రోజు గడువు పొడిగిస్తున్నట్టు వెల్లడించారు. సొంత నియోజకవర్గాల పరిధిలో ఉద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఒంగోలులో కొందరు ఉద్యోగులు ప్రలోభాలకు గురైనట్టు గుర్తించామని, కొందరు తమకు ఆఫర్ చేసిన మొత్తాన్ని తిప్పి పంపారన్న విషయం కూడా వెల్లడైందని వివరించారు. ఒంగోలులో ఆన్ లైన్ ద్వారా డబ్బులు పంపుతున్న వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ సందర్భంగా అక్రమాలకు పాల్పడిన ఓ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశామన్నారు. పల్నాడులో హౌలోగ్రామ్ ద్వారా కూడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారని..మా దృష్టికి వచ్చిందని.. ఈ ఘటనపైనా విచారణ చేపడుతున్నామని చెప్పారు.

చిన్నారుల విహారయాత్రకు... కలెక్టర్ సహకారం

టీ మీడియా, మే 7, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం తబిత ఆశ్రమ పిల్లల విహారయాత్రకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సహకారంతో యాత్రకు వెళ్ళనున్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు మానసిక ప్రశాంతత ను చూడాలనుకున్నారు. కలెక్టర్ తబిత ఆశ్రమం పిల్లలతో మాట్లాడి వారి మంచి చెడును చూసుకోవడంతో పాటు చదువు ఇటు విలాసం ఉండాలనుకున్నారు. ప్రత్యేకంగా తన సౌజన్యంతో హైదరాబాద్ వండర్ లా విహారయాత్రకు సహకరించారు. కలెక్టర్ సొంత ఖర్చులతో పిల్లల ఆనందానికి వెచ్చించారు. విహారయాత్రలో చిన్నారులు ఆట విడుపులో భాగంగా క్రీడా సామాగ్రి కూడా అందజేశారు. ఇందులో తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ ,స్త్రీ శిశు సంక్షేమ అధికారులు కమలాకర్, జితేందర్, పుష్పలత, శ్యామల, మమత తదితరులు పాల్గొన్నారు.

ఎవరైనా సమాన బాధ్యత వహించాల్సిందే

టీ మీడియా, మే 7, న్యూఢిల్లీ :

తప్పుదారి పట్టించే ప్రకటనల విషయంలో సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ అయినా సమాన బాధ్యత వహించాల్సిందేనని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. పతంజలి ఆయుర్వేద తప్పుదారి పట్టించే ప్రకటనల కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన ప్రివెన్షన్ ఆఫ్ మిస్‌లీడింగ్ అడ్వర్టైజ్ మెంట్స్ యాక్ట్ -2022 ప్రమాణాలను పాటించాల్సి వుందని జస్టిస్ హిమా కొహ్లి, జస్టిస్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. మార్గదర్శకాలు 13 ప్రకారం సదరు వ్యక్తి అతను/ఆమె ఆమోదించే ఉత్పత్తి లేదా సేవపై తగినంత సమాచారం కలిగి ఉండాలని, అది మోసపూరితం కాదని నిర్ధారించుకోవాలని సూచించింది. వినియోగదారుల సేవ కోసం ఈ నిబంధనలు ఉద్దేశించబడ్డాయని, మార్కెట్ నుండి కొనుగోలు చేసిన ఉత్పత్తి గురించి, ముఖ్యంగా ఆహారం విషయంలో వినియోగదారులకు అవగాహన కల్పిస్తాయని పేర్కొంది. తప్పుదారి పట్టించే ప్రకటనల విషయంలో సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయన్సర్స్ సమానంగా బాధ్యత వహిస్తారని తీర్పునిచ్చింది.వాణిజ్య ప్ర కటనలు సంబంధిత నియమాలు, కోడ్‌లకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంటూ, స్వీయ-ధృవీకరణ పత్రాన్ని దాఖలు చేయాలని ప్రసారకర్తలను (మీడియా, న్యూస్‌పేపర్) ఆదేశించింది.

పిడుగుపాటుకు పాడిరైతు మృతి

టీ మీడియా, మే 7, లింగపాలెం(ఏలూరు) :

పిడుగుపడి పాడి రైతు మృతి చెందిన ఘటన ఏలూరు జిల్లాలోని లింగపాలెంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. లింగపాలెంలోని యడవల్లి గ్రామానికి చెందిన పరస.రామారావు (41) పశువులను మేపడం కోసం పొలంలో ఉండగా పిడుగు పడింది. దీంతో రామారావు అక్కడిక్కడే మృతి చెందారు. పశువులు సైతం చనిపోయాయి.

ఊటీ, కొడైకెనాల్ వెళ్లేందుకు ఈ-పాస్ తప్పనిసరి

టీ మీడియా, మే 7, చెన్నై :

తమిళనాడులోని ప్రసిద్ధ వేసవి విడిది కేంద్రాలైన ఊటీ, కొడైకెనాల్ వెళ్లేందుకు ఈ-పాస్‌ను తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్, ఈ-పాస్ వినియోగం ప్రారంభమయ్యాయి. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఊటీ, కొడైకెనాల్ వెళ్లేవారికి మంగళవారం నుంచి ఈ-పాస్ తప్పనిసరి అంటూ గతంలో తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. పర్యాటకులు తమ వివరాలు, వాహనాల నంబరు, వచ్చే రోజు, బస చేసే రోజులు, బస చేసే చోటు వంటి వివరాలను ఆన్‌లైన్ ద్వారా వెల్లడించి ఈ-పాస్ పొందాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ సోమవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైంది. ఊటీ, కొడైకెనాల్ వెళ్లే పర్యాటకులు, వ్యాపారులు వివరాలను epass.tnega.org వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి ఈ-పాస్ పొందొచ్చు. వాహన రద్దీని క్రమబద్ధీకరించడానికే ఈ విధానం అమలు చేసినట్టు, దీని వల్ల పర్యాటకులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ విధానం జూన్ 30 వరకు మాత్రమే అమలులో ఉంటుందని వెల్లడించింది.

మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్

- ఇరిగేషన్ అధికారుల నుండి వివరాలు సేకరణ
- క్షేత్రస్థాయిలో పరిశీలన

టీ మీడియా, మే 7,మహాదేవపూర్ :

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ బ్యారేజీని మంగళవారం సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్ పరిశీలించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ వద్ద నిర్మించిన బ్యారేజ్ పిల్లర్లు కుంగి ప్రమాదానికి గురి కాగా, ఈ ప్రాజెక్టులో భారీ అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులతో విచారణ చేపట్టారు.విచారణ అనంతరం ముఖ్యమంత్రి ప్రాజెక్టు పరిశీలించి విచారణ వివరాలను మీడియాకు వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించడంతో సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి పినాకి చంద్ర ఘోష్, ఇరిగేషన్ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కలిసి పరిశీలించారు.

కేసీఆర్, మోదీలు చేసేందేమి లేదు

- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

టీ మీడియా, మే 7,పెద్దపల్లి:

పదేళ్లుగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న మోదీ, కేసీఆర్ రాష్ట్రంలో ఆంధ్రా కాంట్రాక్టర్లను పెంచి పోషించారే తప్ప తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. కేంద్రంలో అదానీ, అంబానీ కోసం మోదీ పనిచేస్తున్నారని అన్నారు. పెద్దపల్లిలో మంగలవారం శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని తిరిగి రాయలన్న కుట్రలో బీజేపీ ఉందని అన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడే శక్తి ఉన్న కాంగ్రెస్ లోకి ఇతర పార్టీ నాయకులు వస్తున్నారని తెలిపారు. మంథనికి ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలను ఉద్దేశించి దుద్దిళ్ల మాట్లాడుతూ, రిజర్వేషన్లపై స్టాండ్ ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఓవైపు బలహీన వర్గాల రిజర్వేషన్లు తీసేస్తామని చెబుతూనే వారి ఓట్లని ఎలా అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మాజీ మంత్రి కాకా వెంకటస్వామి హయాంలోనే పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందన్నారు.

కవిత జ్యుడిషియల్ కస్టడీ 14 వరకు పొడిగింపు

టీ మీడియా, మే 7,న్యూఢిల్లీ :

ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని రౌస్? అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ నెల 14 వరకు కస్టడీ పొడిగిస్తున్నట్లు మంగళవారం వెల్లడించింది. లిక్కర్ కేసులో కవితను మార్చి15న ఈడీ అరెస్ట్ చేసింది.. అప్పటి నుంచి ఆమె తీహార్ జైలులో ఉంటున్నారు.. ఆమె బెయిల్ కోరుతూ వేసిన పిటిషన్ కోర్టు కొట్టివేసింది.. ఈ నేపథ్యంలోనే కస్టడీ ముగియడంతో మంగళవారం పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. దీంతో కోర్టు కవిత కస్టడీని మరో ఏడు రోజులు పొడిగించింది. మరోవైపు కేజ్రీవాల్? జ్యుడీషియల్ కస్టడీని కూడా రౌస్? అవెన్యూ కోర్టు ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించింది.

యూనివర్సిటీ ట్యాంకులో మహిళ మృతదేహం..!

టి మీడియా, మే 7,ఉత్తరప్రదేశ్:

నోయిడాలో దారుణం.. గౌతమ్ బుద్ధా అనే యూనివర్సిటిలోని స్టాఫ్ క్వార్టర్స్ భవనంలో వాటర్ ట్యాంక్ లో ఓ మహిళా మృతదేహం దొరకడం కలకలం రేపింది. ఇది చూసి షాకైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకోని విచారణ చేపట్టారు. అయితే ఆ మహిళ.. తన భర్త, అత్తతో పాటు అక్కడే ఉంటున్నట్లు పోలీసుల విచారణలో బయపడింది. ఆ మహిళ భర్త, అత్త కలిసి ఆమెను హత్య చేసి పారిపోయి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే మహిళ భర్త దగ్గర్లో ఉన్న ఓ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలిసింది. అలాగే దంపతుల మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవని అక్కడి స్థానికులు పోలీసులకు తెలిపారు. అంతేకాదు రాత్రి సమయంలో కూడా గొడవ జరిగిందని చెప్పారు. ఆ గొడవ జరగడంతోనే మహిళను హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం మృతురాలి భర్త, అత్త కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఎన్‌కౌంటర్ లో ముగ్గురు ఉగ్రవాదులు మృతి

టి మీడియా, మే 7,కుల్గామ్:

జమ్మూకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో మంగళవారం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భారీ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. రెడ్‌వానీ ప్రాంతంలో ఉగ్రవాదుల ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా దళాలు సోమవారం అర్ధరాత్రి నుంచి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో మంగళవారం నాటికి కూడా కొనసాగిన ఆపరేషన్‌లో ఇరు పక్షాల మధ్య కాల్పులు జరగ్గా భద్రతా బలగాలు ముగ్గురు ముష్కరులను హతమార్చాయి. అయితే వారి గురించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అధికారులు వారు ఎవరనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేటు ఉపాధ్యాయులకు ప్రాణ సంకటంగా కార్పొరేట్ స్కూల్లు

టీ మీడియా, మే7,గోదావరిఖని ప్రతినిధి:

ప్రైవేటు ఉపాధ్యాయుల ప్రాణాలతో కార్పొరేట్ విద్యాసంస్థలు చెలగాటమాడుతూ ప్రాణ సంకటంగా మారాయని ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు కేఎస్ నందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ విద్యాసంస్థలు రామగుండం మండలంలోని స్థానికంగా నడపబడుతున్న కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రైవేటు ఉద్యోగుల ఆరోగ్యాలతో చెలగాటంలాడుతూ మండే ఎండలో ఉష్ణోగ్రతలు ఇంత పెరుగుతున్న క్యాంపెయినింగ్ పంపించడం సరైనది కాదన్నారు. పాఠశాలలకు అడ్మిషన్ల విషయమై టార్గెట్స్ పెడుతూ ప్రభుత్వాన్నిబంధనలకు వ్యతిరేకంగా సెలవులు ప్రకటించినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా కార్పొరేట్ సంస్థలు మానసికంగా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో ఎండ తీవ్రతతో ఉపాధ్యాయుల ఆరోగ్య పరిస్థితిలు క్షీణించి అస్వస్థతకు గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం సెలవుల నిబంధనలు పాటించకుండా ప్రైవేటు విద్యాసంస్థలు హిస్టారీతిన వ్యవహరిస్తున్నాయని వీరిపై మండల విద్యాధికారి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అలాగే ఇంతవరకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై మండల విద్యాధికారి, జిల్లా విద్యాధికారి స్పందించకుంటే రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. అనంతరం ప్రైవేట్ టీచర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ కన్నూరి లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యాసంస్థలు టీచర్లకు 12 నెలల వేతనాలు ఇవ్వాలని కోరారు. జీతం ఇస్తున్నాం కదా అని కార్పొరేట్ పాఠశాల యజమాన్యాలు ఉపాధ్యాయులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోరాదన్నారు. కార్పొరేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మే నెల వేతనం చెల్లించి సెలవులు ప్రకటించాలని, వారి ఆరోగ్యానికి పూర్తి బాధ్యత కార్పొరేట్ పాఠశాలలదే ఆయన హెచ్చరించారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ రమేష్ చంద్ర

టి మీడియా, మే 7,ఉప్పునుంతల:

నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని (%జఎజ%)జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (%ణజఎూ%)డాక్టర్ రమేష్ చంద్ర మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు .అదేవిధంగా సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది .జూన్ మొదటి వారంలో కుటుంబ నియంత్రణ అపరేషన్లు చేయడానికి కావలసిన అన్ని పరికరాలు మరియు వసతుల గురించి ఆరా తీయడం జరిగింది. ఎండాకాలం దృశ్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. త్వరలోనే ఆసుపత్రికి వైద్యాధికారులను, తగిన సిబ్బందిని నియమించడానికి కమిషనర్ కు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాత్వరలోనే ఆసుపత్రికి వైద్యాధికారులు, తగిన సిబ్బందిని నియమించడానికి కమిషనర్ కు సమాచారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమాకాంత్, డాక్టర్ శివలీల, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్, ఉప్పాత్, వెంకటమ్మ, నజీర్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతగా అందరం ఓటు వేద్దాం

- పలుస శంకర్ గౌడ్

టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :

ప్రతి ఓటూ ప్రజాస్వామ్యానికి బలమే ఒక్క ఓటు నేతల భవిష్యత్తునే కాదు మన భవితనూ మారుస్తుంది. బాధ్యతగా ఓటు వేయకుండా మంచి భవిష్యత్తును ఊహించుకోవడం అమాయకత్వమే అవుతుంది. కొందరు ఓటు వేసేందుకు ఆసక్తి చూపరు.ఓటు వేయకపోవడం దేశానికి ప్రమాదకరం. నా ఒక్క ఓటే కదా.వేయకపోతే ఏమవుతుందిలే అనుకుంటారు. కానీ ఆ ఒక్క ఓటే అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించగలదు. అనర్హులు ప్రజాప్రతినిధులుగా అందలమెక్కుతారు. ఓటు వేయకుంటే ప్రశ్నించే తత్వం కోల్పోతారు. ధైర్యంగా ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులతో పోరాడలేరు. ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు కోల్పోయినట్లే. అభ్యర్థుల పనితీరు నచ్చకపోతే నోటాకు ఓటేయొచ్చు. అందరూ బాధ్యతతో ఓటు వేయాలి.పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా తెలిపారు

ఘనంగా అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతి

టి మీడియా, మే 7,మాక్లూర్ (నిజామాబాద్):

మండలంలోని మాణిక్ బండార్ తండాలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 100వ వర్ధంతినీ ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించరు. అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ మాట్లాడుతూ మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు నిర్వహించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి గిరిజనులకు హరితహారం పేరిట భూములు ప్రభుత్వం గుంజుకుంటున్నారు ఆదివాసులకు 9 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పరిశ్రమల పేరిట బడబడ కార్పొరేట్ శక్తులకు భూములు అప్పజెప్తున్నారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు కలలు పూర్తి కావాలంటే మరో స్వతంత్ర పోరాటం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజనులు ఏజెన్సీ ప్రాంతాలలో కుబింగు దాడులు నిలిపివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐకేఎంఎస్ అబ్బయ్య, మాలపత్ గంగాధర్, నాయుమ్, లక్ష్మణ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

గారడి వేషాలతో బీరప్ప కల్యాణోత్సవం

టి మీడియా, మే 7,మాక్లూర్:

మండలంలో చిక్లి గ్రామంలో కుర్మా కులస్థుల ఆరాధ్య దైవమైన బీరప్ప కళ్యాణోత్సవ కార్యక్రమం ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీరయ్య కామరాతులకు, అక్క మహంకాళి కి పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వేలాదిగా భక్తజనం హాజరై పసుపు బండారులతో పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయ ప్రకారం గ్రామంలోని కులస్తులు ఇంటికి ఒక్క పొట్టేలు చొప్పున వారికి బలిచ్చి గావులతో , కడలు బోనాలతో కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించి, తదుపరి కార్యక్రమాలు నాగవెల్లి గారడీ వేషాలతో బీరప్ప కళ్యాణోత్సవ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో కుర్మ కుల పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు

మహానందిలో ఎన్నికల పరిశీలకులు దినేష్ కుమార్ పూజలు

టీ మీడియా, మే7, మహానంది:

పుణ్యక్షేత్రంలో మంగళవారం సంద్యాల జిల్లా ఎన్నికల పరిశీలకులు ఏ. దినేష్ కుమార్ దైవ దర్శనానికి వచ్చారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు విశేష పూజలు చేసుకున్నారు. అనంతరం అలంకార మండపంలో ఆయనను ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నీలకంఠం సత్కరించగా, పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం క్షేత్ర విశేషాలను తెలుసుకున్నారు.

మీ హక్కులను కాపాడుకునేందుకు ఓటు వేయండి

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

టీ మీడియా, మే7,న్యూఢిల్లీ:

హక్కులను కాపాడుకునేందుకు ప్రజలంతా ఓటు వేయాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. లోక్‌సభ ఎన్నికల మూడో విడత పోలింగ్ మంగళవారం కొనసాగుతోంది. భారీ సంఖ్యలో ఓటు వేయాలని ప్రజలను కోరారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికలని స్పష్టం చేశారు. "నేడు మూడోదశ పోలింగ్. మీ హక్కులను కాపాడుకునేందుకు మీరందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఓటు వేయాలని కోరుకుంటున్నాను " అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు. " గుర్తుంచుకోండి. ఇవి సాధారణ ఎన్నికలు కాదు. ప్రజాస్వామ్యాన్ని, దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించే ఎన్నికలు" అని పేర్కొన్నారు. " చారిత్రాత్మక నిరుద్యోగం, అధిక ద్రవ్యోల్బణం, సంస్థాగత అవినీతి, ఆర్థిక సంక్షోభాన్ని ఓడించడానికి జరిగే ఎన్నికలని ప్రియాంగాంధీ ఎక్స్‌లో తెలిపారు. "ప్రతి ఓటు ముఖ్యమే. బాగా ఆలోచించి విచక్షణతో ఓటు వేయండి. మీ, పిల్లల భవిష్యత్తు కోసం ఓటు వేయండి " అని పేర్కొన్నారు. 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 నియోజకవర్గాల్లోని ప్రజలు తమ ఓటు హక్కుని వినియోగించుకుంటున్నారు. 120 మంది మహిళలు సహా 1300కిపైగా అభ్యర్థులు మూడో విడతలో పోటీ చేస్తున్నారు. ఈ దశలో 8.39 కోట్ల మంది మహిళలతో సహా 17.24 కోట్ల మంది ఓటు వేయనున్నారు. 18.5 లక్షల మంది అధికారులతో, 1.85 లక్షల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణే కాదు

- ఆ వ్యవహారంతో మాకు సంబంధం లేదు
- మాజీ సీఎం కేసీఆర్ కీలక కామెంట్స్

టి మీడియా, మే 7,హైదరాబాద్ :

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం ఇంత తెలివి తక్కువగా ఆలోచిస్తుందని అనుకోలేదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ప్రభుత్వానికి గూఢచారులుండడం, వారు నివేదికలివ్వడం అత్యంత సహజ పరిణామమన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అసలు ఆరోపణే కాదని ఆయన కొట్టి పడేశారు.పార్లమెంట్ ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సహా.. పలు పార్టీల నేతలు, వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాలు సాధించిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (%ఖజ=%) నిబంధనలకు విరుద్ధంగా ఫోన్లు ట్యాపింగ్ చేయించారని మండిపడుతున్నారు. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు ఉన్నతాధికారులు అరెస్టు కాగా.. విచారణ కొనసాగుతోంది. ఇదే క్రమంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్, బీజేపీలు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని కీలక ప్రచార అస్త్రాలుగా మలుచుకున్నారు.

ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై మాజీ సీఎం కేసీఆర్ స్పందించారు. ఓ ప్రముఖ మీడియా దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక కామెంట్స్ చేశారు. ప్రభుత్వానికి గూఢచారులుండడం, వారు నివేదికలివ్వడం అత్యంత సహజ పరిణామమని అన్నారు. సీఎం, ఇతర మంత్రుల చేతికి ఆ రిపోర్ట్‌లు వస్తాయని.. కానీ, వాళ్లు ట్యాపింగ్ చేశారా? లేదా? అనేది మాకేలా తెలుస్తుందని అన్నారు. అది తమ పరిధిలోకే రాదని.. ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం? అని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత తెలివితక్కువగా ఆలోచిస్తుందని తాను అనుకోలేదని చెప్పారు.తమ పదేళ్ల మా పాలనలో అద్భుతాలు సృష్టించామని.. ఐదు నెలల పాలనలోనే ప్రజల్ని కాంగ్రెస్ రాచిరంపాన పెట్టిందని మండిపడ్డారు. ఆ ప్రభావం పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా కనిపిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలను రెఫరెండమన్న సీఎం రేవంత్ తోక ముడిచారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని ఆ రెండు పార్టీలు ఒకటేనని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో అనిశ్చితి వస్తుందని.. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే కొలువుదీరనుందని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధిస్తుందని.. సంకీర్ణ ప్రభుత్వంలో తాము కీ రోల్ పోషిస్తామన్నారు.ప్రధాని మోదీ వికృతరూపానికి ఢిల్లీ మద్యం కేసు నిదర్శనమని కేసీఆర్ ఫైరయ్యారు. ఆడబిడ్డ అని చూడకుండా అప్రజాస్వామికంగా, అరాచకంగా, క్రూరంగా తన కుమార్తె కవితను జైల్లో పెట్టించారనన్నారు. మోదీ వికృత పాలనకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడతారని జోష్యం చెప్పారు.

ఒకవేళ బెయిలిస్తే.. సీఎంగా విధులు నిర్వహించడానికి వీల్లేదు

- కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు షరతులు

టి మీడియా, మే 7,న్యూఢిల్లీ,



లిక్కర్ కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టైన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి 21 నుంచి ఆయన పోలీస్ కస్టడీలో ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మధ్యంతర బెయల్‌పై సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు ఇంకా ఊరట లభించలేదు. మధ్యంతర బెయిల్ మంజూరు అంశంపై మంగళవారం కోర్టులో వాదనలు ముగిశాయి. ఈ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసు విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున, మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ జరిపింది. ప్రస్తుతం జరుగుతోన్న లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ పార్టీ తరపున ప్రచారం చేయడానికి పార్టీ అధినేతగా ఆయనకు బెయిల్ మంజూరు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఈ సందర్భంగా కోర్టు తెలిపింది.ఎన్నికలు జరగకపోతే మధ్యంతర బెయిల్ ప్రశ్నే ఉండదు. కానీ ఇది ప్రజాప్రయోజనాలకు సంబంధించిన ప్రశ్న. ఒకవేళ బెయిల్ మంజూరు చేస్తే మీరు ముఖ్యమంత్రిగా అధికారిక బాధ్యతలు నిర్వహిస్తారు. ఇది క్యాస్కేడింగ్‌కు దారితీస్తుంది. అందుకే బెయిల్ మంజూరు చేస్తే.. సీఎంగా అధికారిక విధులు నిర్వహించొద్దు. ప్రభుత్వ పనితీరులో ఏ విధంగానూ జోక్యం చేసుకోకూడదు. ఏ ఫైల్‌పై సంతాకాలు చేయరాదని' అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. దీనికి కేజ్రీవాల్ తరపు న్యాయవాది సమాధానం ఇస్తూ.. 'సీఎం ఎలాంటి పత్రాలపై సంతకాలు చేయరు. అయితే ఆ కారణంతో లెఫ్టినెంట్ గవర్నర్ వాటిని తిరస్కరించకుండా చూడాలని కోర్టును కోరారు.'అతను ముఖ్యమంత్రి అయినంత మాత్రాన ఫిరాయింపులు ఉండబోవు. కేసుల్లో రాజకీయ నాయకులకు మినహాయింపు ఇస్తున్నామా? ఎన్నికల ప్రచారమే ముఖ్యమా? అంటూ ఇడి తరపు న్యాయవాది కోర్టులో అభ్యంతరం తెలిపారు. దీనికి న్యాయస్థానం సమాధానం చెబుతూ.. ఖచ్చితంగా నేరాలలో పాలుపంచుకున్న రాజకీయ నాయకులను భిన్నంగా హ్యాండిల్ చేయాలని కోర్టు కోరుకోవడం లేదని అంగీకరించింది. కానీ దీనిని పెద్ద దృష్టితో చూడాలి. వాస్తవానికి 2024 లోక్‌సభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు మాత్రమే కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు.

కేజ్రీవాల్ అరెస్ట్ చేసిన సమయాన్ని మనం పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. ఈడీ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. ఈ కేసులో కేజ్రీవాల్ సహకరించలేదు. 9 సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ కేజ్రీవాల్ ఎగవేశారు. ఇప్పుడు బెయిల్ మంజూరు చేస్తే ఇది సామాన్యుడికి తప్పుడు సందేశాన్ని ఇస్తుందని కోర్టుకు తెలిపారు. 'మీ అభ్యంతరాలను అర్థం చేసుకున్నాం. మీ వాదనలను ఫైల్ చేయండి. మేము మీ వాదనలు వింటాం' అని జస్టిస్ ఖన్నా అన్నారు.

ఓటు వేయడానికి చేతులే అక్కర్లేదు..

- కాలితో ఓటు వేసి ఆదర్శంగా నిలిచిన అంకిత్!

టి మీడియా, మే 7,నాడియాడ్(గుజరాత్):

ఎన్నికల వేళ ఓటేసేందుకు చాలామంది సుముఖత చూపించరు. కొందరైతే కార్యాలయాలకు సెలవిచ్చినా ఇంట్లోనే ఉంటారు తప్ప.. ఓటు వేయడం తమ బాధ్యత అని మరిచిపోతారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరునికి ఓటు ఆయుధం లాంటిది. సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఈ ఓటు ఎంతో కీలకం. కారణాలు ఏవైనా, అలాంటి ఓటు హక్కును చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు. దానివల్ల వారి ఓటు దుర్వినియోగం అయ్యే ప్రమాదం లేకపోలేదు. అందుకే భాధ్యతగల చాలామంది పౌరులు లేవలేని స్థితిలో కూడా పోలింగ్ బూత్‌కు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. అలా ఓ వ్యక్తి ఓటు వేసేందుకు రెండు చేతులూ లేకపోయినా తన బాధ్యతను మరువలేదు. పోలింగ్ బూత్‌కు వెళ్లి కాలితో ఓటు వేసి అందరికీ స్ఫూర్తిగా నిలిచాడు.లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన మూడో దశ ఓటింగ్ 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మంగళవారం, మే 7న జరిగింది. ఇందులో భాగంగా ఒక వ్యక్తి ఓటు వేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇది నిజంగా దేశంలోని యువతకు స్ఫూర్తినిస్తుంది. తన ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకుంటూ గుజరాత్‌లోని నాడియాడ్‌లో ఆ యువకుడు రెండు చేతులు లేకపోయినా, తన పాదాలను ఉపయోగించి ఓటు వేశారు.లోక్ సభ ఎన్నికల్లో అంకిత్ సోని అనే వ్యక్తి తనకు రెండు చేతులు లేకపోయినా కాలితో ఓటువేసి ఔరా అనిపించాడు. గుజరాత్‌లోని నడియాడ్‌లోని పోలింగ్ బూత్‌లో తన ఓటు వేశాడు. గత 20 ఏళ్లలో తాను ఏనాడూ ఓటు వేయకుండా ఉండలేదని చెప్పాడు. చేతులు లేకపోయినా కాలి వేళ్లతో తాను ఓటు వేస్తానని తెలిపాడు. అంకిత్ కాలితో ఓటు వేసిన వీడియో నెట్టింట ప్రత్యక్షం కావడంతో వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు.. ఓటు వేసేందుకు బద్ధకించే వాళ్లు అంకిత్ సోనిని ఆదర్శంగా తీసుకోవాలని కామెంట్ చేస్తున్నారు.

అకాల వర్షం..అన్నదాతకు నష్టం

- ధాన్యాన్ని తరలించాలని రైతుల నిరసన

టి మీడియా, మే 7, చందుర్తి:

మండలంలోని పంతొమ్మిది గ్రామాల్లో మంగళవారం కురిసిన అకాల వర్షానికి కల్లాల లో ఆర బెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దాయినది. నంగుల,రామారావు పల్లి,బండపల్లి,జోగాపూర్, చందుర్తి లో అధికంగా వర్షం కురువడం తో కల్లాల లో నీరు చేరి ధాన్యం తడిసింది.దీంతో రైతులు నీటిని తొలగించే పనిలో ఉన్నారు.ఇన్ని రోజులు ఆర బెట్టిన ధాన్యం వర్షానికి తడిసి పోవడంతో రైతులు ఆవేదన చెందారు.అధికారులు తడిసిన ధాన్యాన్ని తూకం వేసి కొనుగోలు చేయాలని కోరారు.దాదాపుగా యాభై వేల క్వింటాళ్ల వరకు అకాల వర్షానికి ధాన్యం తడిసినట్లుగా తెలుస్తుంది.

ధాన్యాన్ని తరలించాలని రైతుల నిరసన

కల్లాలలో ఉన్న వరి ధాన్యాన్ని త్వరగా తరలించాలని మంగళవారం మండల కేంద్రంలో సహకార సంఘం ముందు రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ధాన్యం కల్లాల లో ఆరబెట్టి నెల రోజులు గడిసిన ఇప్పటి ధాన్యాన్ని తూకం వేయకుండా తరలించకుండా జాప్యం చేస్తున్నారని వాపోయారు. రెండు, మూడు రోజులు వర్షాలు ఉన్నాయని తమ ధాన్యం తడిస్తే ఎవరు బాధ్యుల ని మాట్లాడారు. వెంటనే తమ వరి ధాన్యాన్ని తరలించాలని డిమాండ్ చేసారు.

కళాకారులకు ఆర్థిక సహాయం అందజేత

టి మీడియా, మే 7, జూలపల్లి:

మండలం వడకాపూర్ గ్రామంలో సోమవారం రోజున చిరుతల రామాయణం కార్యక్రమానికి విరాళంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్ రూ.5000 రూపాయలు అందజేశారు.అబ్బాపూర్ ఎంపిటిసి దండే వెంకటేశ్వర్లు రూ.1000 రూపాయలు విరాళాలు పంపించగా జూలపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జెట్టి సతీష్ రామాయణ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో బల్ల సత్తయ్య, కనకట్ల కనకయ్య,బొల్లపల్లి అంతయ్య,గుమ్మడి స్వామి దావర్ల రాజయ్య శంకరయ్య తోటపల్లి ఆంజనేయులు సత్తయ్య కుమార్ సంపత్ రామాయణ సభ్యులు పాల్గొన్నారు.

ఆకాల వర్షం.. అపార నష్టం..

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరిధాన్యం

టి మీడియా, మే 7, బెజ్జంకి :

ఆరుగాలం కష్టపడిన రైతులు ఆకాలంగా కురిసిన వర్షం వల్ల ఆగమాగమయ్యాడు.కోతకు వచ్చిన వరిపంటలను కోసి వరిధాన్యాన్ని విక్రయించడానికి గత కొద్ది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించారు.మంగళవారం మండలంలో కురిసిన అకాల వర్షం వల్ల మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర అందోళన చెందారు. కొనుగోలు కేంద్రాల నిర్వహాకులు నిర్లక్యంగా వ్యవహరించడం వల్లే ధాన్యం తడిసిపోయిందని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు.ఆకాల వర్షం వల్ల తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా కేంద్రం నిర్వహాకులు మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన కొనుగోల్లు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

భాదిత స్నేహితునికి ఫ్రెండ్స్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం

టి మీడియా, మే 7,పర్గట్ల:

పోచంపాడ్ గ్రామానికి చెందిన 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థి ఇస్మాయిల్ అనే వ్యక్తికి ఆక్సిడెంట్ అవ్వడంతో తాళ్ళ రాంపూర్ కు చెందిన 1999-2000 బ్యాచ్ విద్యార్థులు ఆపన్న హస్తం అందించారు. తమ వంతుగా వారు తయారు చేసుకున్న ఫ్రెండ్స్ హెూప్ ఫౌండేషన్ ద్వారా 31 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ%పోచంపాడ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకుని,తిరిగి ఎవరి ఇండ్లకు వారు వెళ్ళే సమయంలో, ఇస్మాయిల్ అనే పూర్వ విద్యార్థికి ఆక్సిడెంట్ అయ్యిందని ,ఆసుపత్రిలో జాయిన్ చేస్తే వైద్యులు అతనికి బ్రెయిన్ సర్జరీ చేయాలన్నారని మాకు తెలియడంతో,మా వంతుగా మేము 31 వేల రూపాయలు వైద్య సహాయం కోసం అందించామని అన్నారు.ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకునే వారు 7036383857 నంబర్ కు గూగుల్ పే గాని ఫోన్ పే ద్వారా గాని ఆర్థిక సహాయం అందించి ఇస్మాయిల్ ప్రాణాలు కాపాడాలని కోరారు.

పిడుగుపడి గొర్రెలు మృతి

- పరామర్శించిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో పిడుగుపడి 48 గొర్రెలు మరణించిన విషయం తెలుసుకొని గొర్రెల కాపారులను పరామర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన గొల్ల బుడ్డన్న గొల్ల టంకరి రమేష్ అనే యాదవ సోదరుల గొర్లమందపై పిడుగు పడి దాదాపు 48 గొర్లు చనిపోయినాయి. ఆ విషయం మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి , గట్టు తిమ్మప్ప, కన్స్యూమర్ ఫోరమ్ కార్పొరేషన్ చైర్మన్, వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి పెంటన్న యాదవ్, పెద్దమందడి సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఐ సత్య రెడ్డి, ప్రస్తుత సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకుడు ఏఐపిసి కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి , సంఘటన స్థలానికి చేరుకొని యాదవ్ సోదరులకు ప్రభుత్వం తరపున మిమ్మల్ని ఆదుకుంటామని ధైర్యం జిల్లా కలెక్టర్ కి ఫోన్ చేసి జరిగిన నష్టం గురించి వివరించి ప్రభుత్వం తరపున ఆదుకునే విషయం గురించి మాట్లాడటం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత గొల్ల బుడ్డన్న.టంకరి రమేష్ గారిని గొర్లు ఇచ్చి ఆదుకుంటామని మాట ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, ఉపాధ్యక్షులు వాకిటి శ్రీనివాసులు, సింగల్ విండో మాజీ అధ్యక్షుడు ఐ .సత్య రెడ్డి, ప్రస్తుత సింగల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, వనపర్తి పట్టణ మాజీ అధ్యక్షుడు లాయర్ కిరణ్, గోపాల్పేట్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి , జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ . కార్యదర్శి ,గట్టు మన్యం. జిల్లామత్యకార సంఘ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాజు యాదవ్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి మాజీ వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్ , పెద్దమందడి మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొండ, మత్స్యకార కమిటీ ఉపాధ్యక్షుడు నరేందర్ ,దేవుజా నాయక్, రవీందర్ సీనియర్ నాయకులు మెంటం పల్లి రాములు, రాగి వేణు, బాల్రాజ్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్,అసెంబ్లీ సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ వినోద్ కుమార్ యాదవ్ , పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు, అల్వాల గ్రామ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రథోత్సవాలు విజయవంతం చేద్దాం

- నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం

టి మీడియా, మే 7,మద్దూర్ :

మండల కేంద్రంలో నీ రథం గల్లీలో గల శ్రీ లక్ష్మీ నారాయణ రథోత్సవాలు ప్రతి సంవత్సరం బుద్ధ పౌర్ణమి రోజున నిర్వహిస్తారు ఈ ఉత్సవాలు గ్రామస్తులు ఆధ్వర్యంలో అంగరంగ వైభోగంగా ప్రజలకు చూడదగిన విధంగా ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈనెల 23, 24, రెండు రోజులపాటు రథోత్సవ కార్యక్రమాలు జరిగే వాటికోసం శ్రీ లక్ష్మీ నారాయణ నూతన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఆలయ ఆవరణంలో ఆల్ పార్టీల నాయకులతో ఉత్సవాలు విజయవంతం కోసం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధికార పార్టీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దరాస్ సాయిలు బీఆర్ ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కంచిన్వార్ హనుమాన్లు బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు తెప్ప వార్ తుకారం పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ పటేల్ వీరితో పాటు మూడు పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ సందుర్వార్ హనుమాన్లు ఆల్ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి సంవత్సరం లాగా ఈ ఏడాది కూడా రథోత్సవాలు గ్రాంట్ గా ఘనంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు ఉండాలని కోరడం జరిగింది. చైర్మన్ విన్నపం మేరకు ఆల్ పార్టీల నాయకులు హామీ ఇస్తూ పార్టీలకు అతీతంగా రథోత్సవాలు విజయవంతం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ రథోత్సవాలు ఈనెల 23న బుద్ధ పూర్ణిమ రోజు రాత్రి ప్రతాన్ని గ్రామంలో ఊరేగిస్తారు. అదేవిధంగా ఈనెల 23న గ్రామంలో పెద్ద జాతర నిండుతుంది. ఉదయం నుండి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు ఉంటాయి. ఆలయ ఆవరణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. శ్రీ లక్ష్మీ నారాయణ రథం నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ లేని విధంగా అతిపెద్దదిగా ఉంది ఆ రథానికి రంగురంగులతో లైటింగ్ తో అలంకరించడం జరుగుతుంది. ఈ ఉత్సవాలు తెరిపించడానికి మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర కర్ణాటక నుండి ప్రజలు వస్తారు. పెద్ద ఎత్తున నిర్వహించే రథోత్సవాల కోసం ఆల్ పార్టీల నాయకులు పార్టీలకు అతీతంగా ఘనంగా జరపడానికి హామీ ఇచ్చినందుకు ఆలయ కమిటీ నాయకులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఆలయ పూజారి వెంకట్ మహారాజ్ పాల్గొనడం జరిగింది. వివిధ పార్టీల నుండి హాజరైన నాయకులు కాంగ్రెస్ పార్టీ ధరాస్ సాయిలు అవార్ హనుమాన్లు బి ఆర్ఎస్ పార్టీ నుండి కంచిన్వార్ హనుమాన్లు అవార్ రాజు బిజెపి పార్టీ నుండి తెప్ప వారు తుకారం కృష్ణ పటేల్ సంతోష్ తులవార్ బి హనుమాన్లు సిహెచ్ హనుమాన్లు వీరితో పాటు నూతన కమిటీ వైస్ చైర్మన్ బండి వార్ లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి కంచిన్వార్ రవి కోశాధికారి కంచిన్ వార్ నాగేష్ కమిటీ సభ్యులు బండి వార అనిల్ వీరితోపాటు ఆలయ మరో బండి పూజారి గంగారం గల్లి వాసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలంలోని జగత్ పల్లి, మణిగిళ్ల, పెద్దమందడి, దొడగుంట పల్లి, జంగమాయే పల్లి, బలిజ పల్లి, పామిరెడ్డి పల్లి, వీరాయి పల్లి, చిన్న మందడి, అల్వాల, మోజెర్ల, చిల్కటోని పల్లి, వెళటూరు, మద్దిగట్ల, అమ్మపల్లి గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి గారు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి స్టేట్ ఏఐపిసి కోఆర్డినేటర్, ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సి. పెంటన్న యాదవ్ పెద్దమందడి మండల అధ్యక్షులు , నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పెద్దమందడి గ్రామంలో భాగంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. అదే విదంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. బిజెపి ప్రభుత్వం పై నిప్పులు చెరిగిగారు. నరేంద్ర మోడీ కానీ బిజెపి నాయకులు హిందూ మతం. పాకిస్తాన్ అనే రెండు పదాలు వాడకుండా ఓటు అడిగే ధైర్యం లేదులిమతం పేరు చెప్పి పబ్బం గడుపుతున్నారని జోష్యం చెప్పారు. బిజెపి ప్రభుత్వం బడ వ్యాపారస్తులకు రుణాన్ని మాఫీ చేయడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేద రైతులకు రుణమాఫీ చేస్తుందని చెప్పారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర. న్యాయయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని వాళ్ల ఆర్థికంగా ఎదగటానికి సరైన ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. కావున ఈ ఎన్నికల్లో డాక్టర్ మల్లు రవిని గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందాం అని చెప్పారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఆయా గ్రామాల ప్రజల్ని ప్రాధేయపడటం జరిగింది.నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో డా. మల్లు రవి ని అత్యధిక మెజారిటీతో ఓటు వేస